తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శుక్రవారం, ఆగస్టు 08, 2025 | సంపుటి-1 సంచిక-239 పేజీలు- 12
The Largest Readers Local Digital Daily





# కాంగ్రెస్‌ది అసమర్థ పాలన

సీఎం రేవంత్‌కు పరిపాలనపై
## అవగాహన లేదు

రైతులకు సాగునీరు ఇవ్వలేని ప్రభుత్వం

కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కయ్యాయి

- రైతులకు కనీసం సాగునీరు, ఎరువులు సకాలంలో అందడం లేదు
- వానకాలంలో సాగునీరు, సన్నరకంపై బోనస్ అందించాలి
- రైతు మహాధర్నాలో బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

- స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రైతుభరోసా ఎత్తేస్తరు
- రాష్ట్రంలో ఏ గ్రామంలో పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదు
- ఎన్నికల్లో పరస్పరం సహకరించుకున్నారు
- సీఎం మోదీని తిడుతుంటే రాష్ట్ర బీజేపీ నాయకులకు సిగ్గులేదు
- బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే రైతు నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలి
- రైతు మహాధర్నాలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

రాష్ట్రంలో రైతులకు సాగునీరందించే కనీస స్థోమతలేని ప్రభుత్వం కొనసాగుతున్నందున కలెక్టరేట్ల ముందు అన్నదాతలు నిరసనలు, ధర్నాలకు దిగే పరిస్థితులు ప్రస్తుత కాంగ్రెస్ హయంలో కొనసాగడం సిగ్గుచేటని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో అమలుకానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని ఎద్దేవ చేశారు. క్రిష్ణ, గోదావరి జలాలు సముద్రంలో కలిసిపోతున్నప్పటికీ కనీసం సాగు అందించలేని దుస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రైతు మహాధర్నాలో మాజీ మంత్రులు హరీష్ రావు, నిరంజన్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీసంఖ్యలో రైతులు హాజరయ్యారు.

- మెదక్ జిల్లా ప్రతినిధి, (సిరి న్యూస్)

3,4లో



దీవెనలు ఇచ్చే
# శ్రావణ లక్ష్మి
నేడు వరలక్ష్మి వ్రతం

- సంప్రదాయ పండుగలకు ప్రతి ఇల్లు ముస్తాబు
- సామాగ్రి కొనుగోలులో మార్కెట్లో కిటకిట
- పూల, పండ్ల ధరలకు రెక్కలు
- వస్త్ర, బంగారు దుకాణాలు కలకల

వివరాలు 2లో



శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రతం జరుపుకోవడం అనాదిగా వస్తున్న ఆచారం. లక్ష్మీదేవి, ధనం, భూమి, విద్య, ప్రీతి, కీర్తి, శాంతి దృష్టి మొదలైన అష్ట ఐశ్వర్యాలకు ప్రతీక అందుకే వరలక్ష్మీ వ్రతాన్ని జరుపుకోవడానికి మహిళలందరూ సిద్ధమయ్యారు. ఇందుకు సంబంధించిన సామాగ్రిని ముందుగానే సమకూర్చుకుంటారు. ముత్తయిదులందరూ భక్తి శ్రద్ధలతో శుక్రవారం వరలక్ష్మీ వ్రత పూజను ఆచరిస్తారు.

-(సిరి న్యూస్, గుమ్మడిదల)

# భూ సేకరణ వేగవంతం చేయాలి

- రైతులకు న్యాయమైన పరిహా రం అందేలా చర్యలు
- నిమ్జ్ భూ సేకరణ పనులు చేపట్టాలి
- సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య

2

పారిశ్రామిక వాడలో
# వరుస ప్రమాదాలు

- పరిశ్రమల నిర్వహణలో యాజమాన్యం నిర్లక్ష్యం
- ఫైర్ యాక్సిడెంట్ల నివారణకు చర్యలు శూన్యం
- పారిశ్రామికవాడకు కరువైన అగ్నిమాపక కేంద్రం
- బుగ్గిపాలవుతున్న ఆస్తులు
- కన్నవారికి దూరమవుతున్న కార్మికులు

5





పారిశ్రామిక వాడలోని పరిశ్రమలలో తరచూ ప్రమాదాలు జరగడంతో కార్మికులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని పని చేయాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. ధనార్జనే ధ్యేయంగా యజమాన్యాలు పనిచేస్తుండగా.. కార్మికుల భద్రత విషయంలో చర్యలు తీసుకోవడం లేదు.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కార్మికులు, స్థానికుల నుంచి డిమాండ్ వినిపిస్తోంది..

- గుమ్మడిదల, (సిరి న్యూస్ )



- వృద్ధులకు నాలుగు వేల రూపాయలు పింఛన్ లేదు
- ఇచ్చిన హామీలు గాలికి..
- బీఆర్ ఎస్ హయాంలోనే సంక్షేమం, అభివృద్ధి
- కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా పంటలకు సాగునీరు ఇచ్చాం
- మంజీరా నదిపై ఎనిమిది చెక్ డ్యామ్ లు నిర్మించాం
- కాంగ్రెస్ వచ్చాక పంట కాలువలు తవ్వడానికి రూపాయి ఖర్చుచేయడం లేదు
- మాజీ మంత్రి హరీష్ రావు

గురువుకు గురుదక్షణ
# బనకచర్లకు గోదావరి నీళ్లు!

5

రేవంత్ రెడ్డి కేసీఆర్‌ను తిట్టడం తప్ప చేసింది ఏమీలేదు

బీఆర్ ఎస్ పాలనలో కట్టించిన ఫ్లైఓవర్లకు రేవంత్ రెడ్డి రిబ్బన్ కట్టింగులు

# దీవెనలు ఇచ్చే శ్రావణ లక్ష్మి

## నేడు వరలక్ష్మి వ్రతం

- సంప్రదాయ పండుగలకు ప్రతి ఇల్లు ముస్తాబు
- సామాగ్రి కొనుగోలులో మార్కెట్లో కిటకిట
- పూల, పండ్ల ధరలకు రెక్కలు
- వస్త్ర, బంగారు దుకాణాలు కలకల

(సిరి న్యూస్, గుమ్మడిదల) శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రతం జరుపుకోవడం అనాదిగా వస్తున్న ఆచారం. లక్ష్మీదేవి, ధనం, భూమి, విద్య, ప్రీతి, కీర్తి, శాంతి దృష్టి మొదలైన అష్ట ఐశ్వర్యాలకు ప్రతీక అందుకే వరలక్ష్మి వ్రతాన్ని జరుపుకోవడానికి మహిళలందరూ సిద్ధమయ్యారు. ఇందుకు సంబంధించిన సామాగ్రిని ముందుగానే సమకూర్చుకుంటారు. ముత్తయిదులందరూ భక్తి శ్రద్ధలతో శుక్రవారం వరలక్ష్మీ వ్రత పూజను ఆచరిస్తారు.

పేరులోనే ఉన్నది పెన్నిధి అన్నట్లు వరాలను వరదలా కురిపించే తల్లి వరలక్ష్మి. ప్రతి సంవత్సరం శ్రావణమాసం పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం ప్రజలంతా వరలక్ష్మి వ్రతం చేసుకుంటారు. ఉమ్మడి జిల్లాలో వరలక్ష్మీ వ్రతాన్ని ప్రజలు ఇంటింటా అన్ని అమ్మవారి ఆలయాలలో శుక్రవారం నిర్వహించేందుకు భారీగా ఏర్పాట్లు జరిగాయి.

హిందువులు లక్ష్మి పూజ చేసే పర్వదినాలు రెండు వీటిలో ఒకటి దీపావళి మరొకటి శ్రావణమాసంలో శుక్రవారంలో చేసే వరలక్ష్మి పూజ. శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తారు. శ్రావణమాసం అంటే మహిళలకు ఎంతో ప్రీతికరమైనది ప్రతి ఇంటిలో లక్ష్మి కళ ఉట్టిపడేలా శుభప్రదంగా గడుపుతారు. మానవులే



కాకుండా పురాణాలలో రాక్షసులు సైతం శుక్రవారం లక్ష్మీదేవిని పూజించేవారని అనేక కథనాలు ఉన్నాయి.

శుక్రాచార్యుడు తండ్రి బృగు మహర్షి బ్రహ్మదేవుడి సంతానంలో ఒకడు. ఇతడు లక్ష్మీదేవికి తండ్రి కూడా. అందుకే లక్ష్మీదేవిని భార్గవి అని కూడా పిలుస్తారు. ఈ విధంగా లక్ష్మీదేవికి శుక్రాచార్యుడు సోదరుడు అందుకే శుక్రవారం అంటే లక్ష్మికి ప్రీతికరమైనది. లక్ష్మీదేవికి రూపురేఖలలో వస్త్రాదరణలో ప్రాధాన్యం ఉంది. లక్ష్మీదేవి ఎక్కువగా ఎరుపు ఆకుపచ్చ రంగుల వస్త్రాలను ధరించినట్లు చూపుతారు. దీనిలో ఎరుపు రంగు శక్తికి, ఆకుపచ్చ రంగు సాపల్యతకు చిన్నాం. ఇక లక్ష్మీదేవికి బంగారు ఆభరణాలు ధరించినట్లుగా చూపుతారు. బంగారం ఐశ్వర్యానికి ఈ వరలక్ష్మీ వ్రతాన్ని శివుడు పార్వతికి వివరించినట్లు పురాణాలు చెబుతున్నాయి. అందువల్ల ఈ వ్రతాన్ని చేయడం వల్ల లక్ష్మీదేవి కృపా కలిగి ఐశ్వర్యం లభిస్తుందని శివపురాణం చెపుతుంది.



### ప్రతి ఏటా పూజ నిర్వహించడం సంతోషంగా ఉంది డి. ఇందిరా రాకేష్



ప్రతి సంవత్సరం ఇంట్లో వరలక్ష్మి పూజ నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని గుమ్మడిదల గ్రామానికి చెందిన డి. ఇందిర రాకేష్ తెలిపారు. వరలక్ష్మి వ్రతం రోజు అమ్మవారి రూపంలో అలంకరణ చేసి పూజ చేసిన అనంతరం తోటి మహిళలకు పసుపు బొట్టు ఇచ్చి ఆశీర్వాదం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

### వ్రతం చేయడమే ఆడవారిగా పొందిన వరం కావలి సునీత ప్రభాకర్



వరలక్ష్మీ వ్రతం పూజ చేసుకోవడం ఎంతో సంతోషాన్నిస్తుందని కావలి సునీత ప్రభాకర్ తెలిపారు. ప్రతి సంవత్సరం పూజలు చేస్తున్నామని తెలిపారు. సామూహికంగా అమ్మవారి నామాలను వరిస్తుంటే మనసులో కలిగే ఆనందం వర్ణించలేమన్నారు. అమ్మవారి వ్రతం చేయడమే ఆడవారిగా పొందిన వరం అన్నారు.

# భూ సేకరణ వేగవంతం చేయాలి

- ఐదు ప్యాకేజీలుగా రహదారి నిర్మాణం
- రైతులకు న్యాయమైన పరిహా రం అందేలా చర్యలు
- నిమ్జ్ భూ సేకరణ పనులు చేపట్టాలి
- ఇండస్ట్రియల్ కారిడార్ లో అభివృద్ధి పనులు
- ఈ ప్రాజెక్టు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి, జిల్లాలో ఉద్యోగ అవకాశాల కల్పనకు మార్గదర్శకం
- గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించాలి
- రైతులకు నష్టపరిహారంపై అవగాహన కల్పించాలి
- ఫేజ్ 1, ఫేజ్ 2 లో భూ సేకరణ జరగాలి
- సంగారెడ్డి కలెక్టర్ పి. ప్రావిణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 7 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా పరిధిలో నిర్మించబోయే రీజినల్ రింగ్ రోడ్ భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య గురువారం అధికారులను ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా గిర్మాపూర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ వరకు. మొత్తం ఐదు ప్యాకేజీలుగా ఈ రహదారిని నిర్మించనున్నారు. దీని కోసం సంగారెడ్డి జిల్లా పరిధిలో భూమిని సేకరించాలని నిర్ణయించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా అధికారుల నుండి రీజినల్ రింగ్ రోడ్డు భూ సకరణ పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులకు న్యాయమైన పరిహా రం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రీజినల్ రింగ్ రోడ్డు భూ సేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మాధురి, ఆందోల్ ఆర్డీవో పాండు, గజ్వేల్ మేనేజర్ నేషనల్ హైవే అథారిటీ మేనేజర్ శ్రీహరి, ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.




### నిమ్జ్ భూ సేకరణ వేగవంతం చేయాలి

నిమ్జ్ భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య సూచించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిమ్జ్ భూ సేకరణ పనులు, నిమ్జ్ ఇండస్ట్రియల్ కారిడార్ లో జరుగుతున్న అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతతో తీసుకుంటున్న టీజీఐఐసి ప్రాజెక్టు జిల్లా పరిధిలో పారిశ్రామిక కారిడార్, నిమ్జ్ ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర ఆర్థిక ప్రగతికి, జిల్లాలో ఉద్యోగ అవకాశాల కల్పనకు మార్గదర్శకంగా నిలువనున్నట్లు తెలిపారు. నిమ్జ్ ప్రాజెక్టు ఫేజ్-1 (మొదటి దశ)కు సంబంధించి బర్దిపూర్, శీలపల్లి గ్రామాల్లో భూసేకరణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. గ్రామస్థాయిలో సమావేశాలు నిర్వహించి, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న నష్టపరిహారం, ఇతర ప్యాకేజీల వివరాలు, భవిష్యత్తులో జరగనున్న గ్రామాభివృద్ధిపై సమగ్రంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఫేజ్-2 (రెండవ దశ)లో ఉన్న భూ సేకరణ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందనీ, వాటికి సంబంధించిన పరిహార చెల్లింపులు త్వరితగతిన చెల్లించే దిశగా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ప్రభు త్వ ఆదేశాల మేరకు పారిశ్రామిక కారిడార్ పరిధిలో వాటర్, రోడ్, ఎలక్ట్రిసిటీ, డ్రెయినేజ్ వంటి ప్రాథమిక మౌలిక సదుపాయాల కల్పనకు కూడా చర్యలు చేపడుతున్నట్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మాధురి, జహీరాబాద్ నిమ్జ్ ప్రత్యేకాధికారి, ఆర్ డి ఓ రాం రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌ది అసమర్థ పాలన



- రైతులకు సాగునీరు ఇవ్వలేని ప్రభుత్వమిది
- స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రైతుభరోసా ఎత్తేస్తరు
- రాష్ట్రంలో ఏ గ్రామంలో పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదు
- కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కు
- ఎన్నికల్లో వరస్పరం సహకరించుకున్నారు
- సీఎం మోదీని తిడుతుంటే రాష్ట్ర బీజేపీ నాయకులకు సిగ్గులేదు
- బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే రైతు నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలి
- రైతు మహాధర్నాలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



మెదక్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 07(సిరి న్యూస్):రాష్ట్రంలో రైతులకు సాగునీరందించే కనీస స్తోమతలేని ప్రభుత్వం కొనసాగుతున్నందున కలెక్టరేట్ల ముందు అన్నదాతలు నిరసనలు, ధర్నాలకు దిగే పరిస్థితులు ప్రస్తుత కాంగ్రెస్ హయంలో కొనసాగడం సిగ్గుచేటని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం నాడు మెదక్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రైతు మహాధర్నాలో మాజీ మంత్రులు హరీష్ రావు, నిరంజన్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీసంఖ్యలో రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ....రాష్ట్రంలో అమలుకానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని ఎద్దేవ చేశారు. క్రిష్ణ, గోదావరి జలాలు సముద్రంలో కలిసిపోతున్నప్పటికీ కనీసం సాగు అందించలేని దుస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. తమ ప్రభుత్వంలో 11 సారు రైతు భరోసా అందించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఓట రాజకీయం చస్తూ స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రైతుభరోసా ఎత్తేస్తుందని అభియోగించారు. బీఆర్ఎస్ హయంలో పరిపాలన సౌలభ్యం కొరకు చిన్న జిల్లాలను ఏర్పాటు చేసుకుని ప్రతి జిల్లాలో కలెక్టరేట్ కార్యాలయంతోపాటు ఎస్పీ కార్యాలయాన్ని నిర్మించుకొగా ప్రస్తుతం అదే కలెక్టరేట్ల ముందు రైతులు ధర్నాలకు దిగే పరిస్థితులు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ 600 రోజుల్లో 600 మంది రైతులు ఆకలి చావులు రాష్ట్రంలో నెలకొన్నాయన్నారు. కోవిడ్ సమయంలో కూడా గత ప్రభుత్వ హయంలో కొనుగోలు కేంద్రాలను నిర్విరామంగా కొనసాగించి రైతులు పండించిన పంట చివరిగింజవరకు ప్రభుత్వమే కొనుగోలుచేసి వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు వేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు. ప్రస్తుతం పండించిన పంటను కొనుగోలు చేయడానికి కనీసం గొనెసంచులు కూడా సరఫరా చేయకపోగా సన్నరకం ధాన్యానికి 500 బోనస్ ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. రైతులను ఆదుకొని ప్రభుత్వాలను ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం యూరియాబస్తాలు కొనాలంటే అన్నదాతలు క్యూలైన్లో చెప్పులుపెట్టి నీరిక్షణలు చేస్తున్న పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయన్నారు. ప్రస్తుత పాలకులకు భూములను నమ్ముకునే వారికన్నా భూములను అమ్ముకునేవారే వారికి కనబడతారని ఎద్దేవ చేశారు. ఐఏఎస్ స్థాయి అధికారులను కూడా రాజకీయనాయకులు ప్రలోభపెట్టి తమపార్టీ కార్యకర్తల్లాగా వాడుకుంటున్నారని అన్నారు. తమ హయంలో 70 లక్షల మంది రైతులకు రైతు బంధు ద్వారా 72 వేల కోట్ల రూపాయలు చెల్లించడమే కాకుండా 28వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం కేవలం 21వేల కోట్లతో అరకొర రుణమాఫీ చేయడంతోపాటు రైతుభరోసాను పూర్తిగా నిలిపివేసిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలు కుమ్మక్కయ్యాయని అందుకే ప్రధానమంత్రిని సీఎం రేవంత్ రెడ్డి నిందిస్తే రాష్ట్ర బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు సిగ్గులేకుండా నోరు మెదపకపోవడంలో అంతర్యమేమిటంటూ బీజేపీ పార్టీ ఎటువైపు అని ప్రశ్నించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ అంటూ 10 శాతం మైనార్టీలను చేర్చడంపై బీజేపీ ఎందుకు కాంగ్రెస్ను నిలదీయలేకపోవడంతో రెండు పార్టీల మధ్య లోపాయికార ఒప్పందాలు ఉన్నాయని విమర్శించారు. బీజేపీ పార్టీ కాంగ్రెస్ కు మద్దతివ్వడంతోనే ప్రభుత్వంపై రైతు నిరసన కార్యక్రమాల్లో బీజేపీ పాల్గొనడం లేదని స్పష్టం చేశారు. రైతులు నిటారుగా, గౌరవంగా ఉండాలనే కేసీఆర్ కళ త్వరలోనే నెరవేరబోతుందని అడ్డదారిలో గద్దెనెక్కిన ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని అన్నారు. కాళేశ్వరం ద్వారా ఏడు జిల్లాలకు సాగునీరు అందే సామర్థ్యం ఉన్న కేవలం ఒక ఎకరానికి కూడా సాగునీరు అందించలేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. గతంలో ఆశపడి మోసపోయామని కానీ ఇప్పుడు ఆలోచించి ఈ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామపంచాయతీ, ప్రతివార్డు, ప్రతి ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలలో గులాబీ జెండా ఎగరవేసేందుకు పూర్తిగా సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టరేట్లోని డీఆర్ఓ భుజంగరావును కలిసి రైతులకు వెంటనే రైతు భరోసాతోపాటు సన్నరకం వడ్లపై 500 బోనస్ కల్పిస్తూ బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అద్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు సునీతారెడ్డి, కొత్త ప్రభాకర్రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, శశిధర్రెడ్డి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ హేమలతశేఖర్ గౌడ్, వైస్ పర్సన్ లావణ్యరెడ్డితోపాటు చంద్రారెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, బట్టి జగపతి, ఆరేళ్ల మల్లిఖార్జునెడ్, జీవన్ రావు, జుబేర్ తోపాటు పలువురు మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.











- రైతులకు కనీనం సాగునీరు, ఎరువులు సకాలంలో అందడం లేదు
- వానకాలంలో సాగునీరు, సన్నరకంపై బోనస్ అందించాలి
- రైతు మహాధర్నాలో బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

# సీఎం రేవంత్‌కు వరిపాలనపై అవగాహన లేదు

**మెదక్ కలెక్టరేట్, ఆగస్టు 07(సిరి న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కనీసం రైతులకు సాగునీటితోపాటు ఎరువులు, విత్తనాలు అందించకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో ఉమ్మడి జిల్లా రైతులు మెదక్ కలెక్టరేట్ ముందు మహాదర్నాకు దిగారు. వీరికి సంఘీభావంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిలతోపాటు పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ముందుగా కలెక్టరేట్లోని వినతిపత్రం అందజేసి రైతులకు వెంటనే సాగునీటితోపాటు సన్నరకానికి బోనస్ అందజేయాలని కోరారు. అనంతరం ఏర్పాటు చేసిన రైతు మహాధర్నాలో జిల్లా పార్టీ అద్యక్షురాలు, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలనపై అవగాహన లేక రైతులను ఆగం చేస్తున్నారని అన్నారు. తూతూ మంత్రంగా రైతు భరోసా ఇచ్చి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టెక్కాలనే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ఏడు జిల్లాల రైతులకు సాగునీరు అందిస్తుందని అలాంటి ప్రాజెక్టును ప్రభుత్వం పట్టించుకోకుండా రైతుల నోటిలో మట్టికొడుతుందని ఆరోపించారు.

### ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కోల్పోయారు – నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి

రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర, బోనన్ అడుక్కునే దుస్థితి నెలకొందన్నారు. రైతు రాజ్యంలో రైతే ఆదోగతి పాలైన పరిస్థితి ప్రస్తుతం రాష్ట్రంలో దాపూరించిందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నమ్మించి నయవంచన చేసిన కాంగ్రెస్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను మరిచి ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా 31కోట్ల సన్న వడ్ల బోనస్ పెండింగ్లో పెట్టారన్నారు. రైతు భీమా, రైతు భరోసా, రైతు రుణమాఫీ అమలు చేయకపోవడం పట్ల ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందన్నారు.



### ఉత్తమ్ ఉత్తుత్తి మంత్రే – దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

జిల్లాలోగల ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కనీస అవగాహన లేదని, ఒక్కసారి కూడా జిల్లాకు వచ్చి స్థానిక రైతుల స్థితిగతులను పట్టించుకున్న పాపాన పోలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఫైర్ అయ్యారు. గడిచిన రెండు సంవత్సరాల్లో కనీసం ఒక్క లక్ష రూపాయలు కూడా అభివృద్ధి నిధులు కేటాయించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత అని అన్నారు. కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుపై రాద్ధాంతం చేయడం తప్పా ఏ ఒక్క గ్రామానికి కూడా నకాలంలో సాగునీరు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ కు లేదన్నారు. అధికార ఉందని చోటామోటా కాంగ్రెస్ నాయకులకు ఎస్కార్టు ఇస్తూ పరిపాలన దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. రెండుమూడు రోజుల్లో సాగునీరు విడుదల చేయకుంటే నిరసన ఉధృతం చేస్తామని మంత్రి, ఉత్తమ్ కుమార్ రెడ్డికి హెచ్చరికలు జారీ చేసారు.

### రైతులు రోడ్లెక్కే దుసితి దాపురించింది – మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి రైతు డిక్లరేషన్లు మరిచిపోయిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. మల్లన్నసాగర్ నుంచి సింగూరుకు నీటి విడుదల ఉత్తదేనని అన్నారు. రైతులకు నకాలంలో నీరందక అష్టకష్టాలు పడుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో అన్నదాతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న దుస్థితి నెలకొంటుందన్నారు. మంజీర పరివాహక ప్రాంతం సన్యశ్యామలంగా ఉండేదని ప్రస్తుత ప్రభుత్వం నీటి విడుదల చేయకపోవడంతో సాగునీరు అందక రైతులు ధర్నాలు, నిరసనలు చేస్తూ రోడ్లపైకి వచ్చే దుస్థితి నెలకొందని ఆయన అన్నారు.

### కాంగ్రెస్ ను బంగాళాఖాతంలో ముంచేస్తాం – మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి

అన్నదాతలను ఆదుకోలేని ప్రభుత్వం ఉన్న ఒకటేనని లేకున్న ఒకటేనని మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్రెడ్డి అన్నారు. ఘనపూర్ ఆయకట్టలో ఇప్పటికి ఒక చుక్క నీటి విడుదల కాలేదని ఆయకట్టు దిగువ రైతుల పొలాలు ఎండిపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రైతులను ఆదుకోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాబోయే రోజుల్లో బంగాళఖాతంలో ముంచాలని ఈ సందర్భంగా ఆయన రైతులకు పిలుపునిచ్చారు.

### యూరియా కోసం క్యూలైన్లో చెప్పులు పెట్టి నిరసిస్తున్న రైతులు – మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి

గడిచిన పదేళ్లలో ఎన్నడు లేని విధంగా రైతులు యూరియా కోసం చెప్పులు క్యూలైన్లలో పెట్టి నిరసిస్తున్నప్పటికీ ప్రభుత్వం సకాలంలో యూరియా సరైన విత్తనాలు అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని మాజీ ఎమ్మెల్సీ శేరి శుభాష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నేరవేర్చకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా ఆయన రైతులకు సూచించారు.



### సాగు నీరందించని సర్కార్ దండగే – కంతారెడ్డి తిరుపతిరెడ్డి

రైతులకు సకాలంలో సాగునీరు అందించని సర్కారు దండగే అని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కంతారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. ఇప్పటికే వరినాట్లు పూర్తయి సాగునీరు అందక ఎండిపోతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. సకాలంలో సాగునీరు, ఎరువులు, విత్తనాలు అందించి అన్నదాతలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే రానున్న కాలంలో కాంగ్రెస్ కు జిల్లా రైతులు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు బట్టి జగపతి, మల్లిఖార్జున్ గౌడ్, బీఆర్ఎన్ పట్టణ కన్వీనర్ మామిళ్ల అంజనేయులు, మాజీ కౌన్సిలర్లు ఆర్కే శ్రీనివాస్, విజయలక్ష్మి, నాయకులు జుబేర్, హరిక్రిష్ణ, దేవేందర్రెడ్డి, సోములు, చంద్రగౌడ్, ఆయా మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గురువుకు గురుదక్షణ బనకచర్లకు గోదావరి నీళ్లు!



- కేసీఆర్ ను తిట్టడం తప్ప చేసింది ఏమీలేదు
- వృద్ధులకు నాలుగు వేల రూపాయలు పింఛన్ లేదు
- ఇచ్చిన హామీలు గాలికి..
- బీఆర్ ఎస్ హయాంలోనే సంక్షేమం, అభివృద్ధి
- కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా పంటలకు సాగునీరు ఇచ్చాం
- మంజీరా నదిపై ఎనిమిది చెక్ డ్యామ్ లు నిర్మించాం
- కాంగ్రెస్ వచ్చాక పంట కాలువలు తవ్వ డానికి రూపాయి ఖర్చుచేయడం లేదు
- బీఆర్ ఎస్ పాలనలో కట్టించిన ఫ్లైఓవ ర్లకు రేవంత్ రెడ్డి రిబ్బన్ కట్టింగులు
- మాజీ మంత్రి హరీష్ రావు

**నర్సాపూర్, ఆగస్టు 7 (సిరి న్యూస్)** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు ఏండ్లు అయినా ప్రజలకు చేసిందని ఏమీ లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి లతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ కే సీ ఆర్ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 24 గంటల ఉచిత విధ్యుత్ అందించాడని, మెన్యుపోస్ట్ లేకున్న ,హామీ ఇవ్వకున్న కళ్యాణ లక్ష్మి అందించాడు అని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులు విద్యార్థులలు నిరుద్యోగులలు ఇబ్బందులు పడుతున్నారని అలాగే అక్రమ అరెస్టులు, అక్రమ కేసులు పెట్టడం తప్ప ఏమి చేయలేదని మండిపడ్డారు. 200 పెన్షన్‌ను రూ.1000 కి పెంచి వెయ్యి రూపాయల నుండి 2017 రూపాయలు పెచ్చామని 57 ఏండ్లు దాటిన వారికి పింఛన్లు ఇచ్చామని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఇంట్లో ఇద్దరికీ పింఛన్లు ఇస్తామని అన్నారు అలాగే 4000 రూపాయలు పింఛన్ ఇస్తామన్నారు ఇవన్నీ ఎటు పోయే అని అన్నారు కెసిఆర్ నాలుగు కిలోల బియ్యాన్ని ఆరు కిలోలకు పెంచాడని, చెరువులను పునరుద్ధరించా డని, పెండింగ్ ప్రాజెక్టలను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చి లక్షలాది ఎకరాలకు నీరు అందించాడన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో మంజీరా నదిపై ఎనిమిది చెక్ డ్యామ్‌లు నిర్మించాడని నియోజకవ ర్గంలో గల మండలాలకు కాళేశ్వరం నీళ్లతో పంటలు పండినాయి ఇప్పుడు వర్షాలు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలో కి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఏమి చేసిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంట కాలువలు తవ్వడానికి ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం కమీషన్‌ల పేరిట కాలయాపన చేస్తుంది కాళేశ్వరం ప్రాజెక్ట్ దండగా అని అంటున్నాడని హల్దీ, మంజీరా పరివా హక ప్రాంత మండలాల రైతులను అడుగుతే కాళేశ్వ రంతో ఎంత మేలు జరిగిందో చెప్తారని అన్నారు.గురు వుకు గురుదక్షణ చెల్లించడానికి బనకచర్లకు గోదావరి నీళ్లను జారగోడుతున్నాడని అన్నారు ఇంటిగ్రేటెడ్ స్కూలు అయిపోయి నట్టు పెద్ద పెద్ద బోర్డులు పెట్టుతు న్నారు కనీసం ఒక ఇటుక పెట్టలేరు, మీడియాలో లీకులతో కాలం వెల్లబుచ్చారని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ హయాంలో కట్టిన ఫ్లై ఓవర్ లకు రేవంత్ రెడ్డి రిబ్బన్ కట్టింగులు చేస్తున్నాడే తప్ప, కొత్తగా చేసింది ఏమి లేదని ఎద్దేవా చేశారు. హైదరాబాదులో మధ్యాహ్న భోజన కార్మికులకు 9 నెలల బిల్లులు రాక ధర్నా చేస్తే వారిని అక్రమంగా అరెస్ట్ చేయించారని మండిపడ్డారు ఇప్పటివరకు గురుకులలో, హాస్టల్లో కోడిగుడ్ల కు టెండర్ కూడా వేయలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉంది మధ్యాహ్నం భోజనం కార్మికులకు 1000 నుండి 3000 రూపాయలకు కేసీఆర్ పెంచారు ఊరికే కేసీఆర్ ని తిట్టడం తప్ప నువ్వు ఏం పనిచేస్తున్నావని మీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనడం జరిగిందని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు అని అన్నారు ఈ కార్యక్ర మంలో లేబర్ వెల్ఫేర్ బోర్డ్ మాజీ చైర్మన్ దేవెందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, జడ్పీ కోఆప్షన్ మాజీ మెంబర్ మన్సూర్, మాజీ ఎంపీపీ వెంకటనర్సింగ రావు, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక వాడలో వరుస ప్రమాదాలు



- పరిశ్రమల నిర్వహణలో యాజమాన్యం నిర్లక్ష్యం
- ఫైర్ యాక్సిడెంట్ల నివారణకు చర్యలు శూన్యం
- పారిశ్రామికవాడకు కరువైన అగ్నిమాపక కేంద్రం
- బుగ్గిపాలవుతున్న ఆస్తులు
- కన్నవారికి దూరమవుతున్న కార్మికులు

**గుమ్మడిదల, ఆగస్టు 7 (సిరి న్యూస్ ):** పారిశ్రామిక వాడలోని పరిశ్రమలలో తరచూ ప్రమాదాలు జరగ డంతో కార్మికులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని పని చేయాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. పొట్ట గూటి కోసం ఇతర రాష్ట్రాల నుండి వచ్చి పరిశ్రమలలో పనిచేస్తు న్నారు. పరిశ్రమ యజమాన్యాలు తమ అభివృద్ధి ధ్యే యంగా ముందుకు పోతున్నారు తప్ప కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కొద్ది పాటి పెద్ద పరిశ్రమలు మాత్రమే అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు తప్ప చిన్నచితక పరిశ్రమలో కూడా కార్మికులకు సరైన భద్రత మాత్రం లేదని చెప్పవచ్చు. నిత్యం ఏదో ఒక పరిశ్రమలలో తరచు ప్రమాదాలు జరు గుతున్నప్పటికీ పరిశ్రమ యజమాన్యాలలో మాత్రం స్పందించి చర్యలు తీసుకున్న దాఖలాలు మాత్రం లేవు. పరిశ్రమల్లో ప్రమాదం జరిగిన రోజు మాత్రమే మిగతా పరిశ్రమలలో హడావుడిగా చర్యలు తీసుకున్నట్లు తూ తూ మంత్రము చర్యలు కనిపిస్తున్నాయి తప్ప కార్మికుల భద్రత విషయంలో పకడ్బందీగా ఇలాంటి చర్యలు మాత్రం తీసుకోవడం లేదు.

## గుమ్మడిదల పారిశ్రామికవాడలో అగ్నిమావక కేంద్రం కరువు

బొంతపల్లి, గుమ్మడిదల, గడ్డపోతారం పారిశ్రామిక వాడ కేంద్రంలో చిన్న, మధ్య తరహా, భారీ పరిశ్రమలు ఉన్నప్పటికీ అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయలేక పోతున్నారు. చిన్న నిప్పు రాజుకున్న పెను ప్రమాదం తప్పదన్న విషయము పరిశ్రమ యజమాన్యాలకు తెలిసి నప్పటికీ అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారో అర్థం కావడం లేదు. ప్రమాదం జరిగితే వారికి ఇన్సూరెన్స్ రూపంలో డబ్బు లు తీసుకోవచ్చనే ఉద్దేశమా లేక తమ కార్మికుల భద్రత విషయంలో నిర్లక్ష్యం అన్న విషయం అర్థం కావడం లేదు. పారిశ్రామికవాడలో ప్రమాదం జరిగిన సందర్భా లలో కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతున్నప్పటికీ అగ్నిమాపక కేంద్రాన్ని మాత్రం తరతరాలుగా కోరు తున్న ఏర్పాటు చేయలేకపోతున్నారు. పరిశ్రమలలో అగ్నిప్రమాదం సంభవించినప్పుడు ఇతర ప్రాంతాల నుండి వచ్చేసరికి ఉన్న నష్టం జరిగిపోతుంది. అదే కాకుండా పరిశ్రమలో ప్రమాదం జరిగిన సందర్భాలలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రసాయన పరిశ్రమలు ఉండడం మూలాన భయాందోళనకు గురి కావడంతో పాటు దట్టమైన పగలు వ్యాపించడంతో శ్వాస తీసుకోవ డానికి కూడా ఇబ్బందులకు గురవుతున్నారు.



## ఒకటి తర్వాత ఒకటి పరిశ్రమలలో తరచూ ప్రమాదాలు

పటాన్ చెరు పారిశ్రామికవాడలోని సిగాచి పరిశ్ర మలు జరిగిన భారీ అగ్నిప్రమాదం వల్ల కోట్లాది రూపాయల ఆస్తి నష్టంతో పాటు గుర్తుపట్టలేని విధంగా ప్రాణ నష్టం జరిగిన విషయం తెలిసినప్పటికీ గుమ్మడి దల, బొంతపల్లి, గడ్డపోతారం, కాజిపల్లి పారిశ్రామిక వాడలో మాత్రం పరిశ్రమ యజమాన్యాలు నిమ్మకు నీరె త్తినట్లుగానే వ్యవహరిస్తున్నారు. సిగాచి పరిశ్రమలలో జరిగిన ప్రమాదం యావత్ పారిశ్రామిక వాడను కలచి వేసిన విషయం విధితమే ప్రాణం విలువ తెలియని విధంగా కుప్పలు కుప్పలుగా కార్మికుల శవాలు పడి ఉండడంతో పాటు కొందరి కార్మికుల శరీర ఆనవాలు లేకుండానే పోయిన సందర్భాలు ఉన్నాయి. ఇలాంటి భయంకర దుర్ఘటన జరిగినప్పటికీ మిగతా పరిశ్రమలో మాత్రం ఎలాంటి చలనం కనిపించడం లేదు. ప్రమాదం జరిగిన సమయంలో చూద్దాంలే అన్న చందంగా వ్యవ హరిస్తున్నారని కార్మికులు వాపోతున్నారు.

### మంత్రికి వినతి పత్రం ఇచ్చిన స్పందన కరువు

కార్మిక మరియు గనుల శాఖ మంత్రికి వినతి పత్రం ఇచ్చిన స్పందన లేకుండా పోయింది. కార్మిక మరియు గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామికి జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా గుమ్మడిదలలో స్థానిక నాయకులు మంత్రికి వర్షం ఇక వాడలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వినతిపత్రం ఇచ్చారు. పరిశ్ర మలలో తరచు ప్రమాదాలు జరగడంతో పాటు ఆస్తి నష్టంతో పాటు నష్టం జరుగుతుందన్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకుపోయారు ఈ పారిశ్రామిక వాడ ప్రాంతమైన గుమ్మడిదల బొంతపల్లి గడ్డపోతారం కాజిపల్లి బొల్లారం ప్రాంతంలో దాదాపుగా 500 వరకు పరిశ్రమలు ఉన్నాయని ఏదైనా ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక కేంద్రం లేకపోవడం మూలాన ఆస్తులన్నీ బుగ్గిపాలవుతున్నాయని వారు మంత్రి దృష్టికి తీసుకుపోయారు. ఈ విషయమై పారిశ్రా మిక వాడ పై దృష్టి సారించి అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయా లని పలువురు నాయకులు కార్మికులు కోరుతున్నారు.









# జగ్గారెడ్డి ఇంట్లో పెళ్లి సందడి

## ఘనంగా జయారెడ్డి, గుణచైతన్యరెడ్డి వివాహ మహోత్సవం

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి కుమార్తె జయారెడ్డి, గుణ చైతన్యరెడ్డిల వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. గురువారం రాత్రి సంగారెడ్డి రాంనగర్‌లోని శ్రీ రామ మందిరం వద్ద జయారెడ్డి, గుణ చైతన్య రెడ్డిల వివాహం వైభవంగా జరిగింది. ఈ పెళ్లి వేడుకకు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రముఖులు, పార్టీ నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

- సంగారెడ్డి ప్రతినిధి, (సిరి న్యూస్)















# తల్లిపాలలోనే ఉన్నత పోషకాలు



నార్సింగి, ఆగస్టు 7 (సిరిన్యూస్) : తల్లి పాల వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రం లోని అంగన్వాడీ కేంద్రాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత ఆధ్వర్యంలో శ్రీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత తల్లి పాల విశిష్టత గురించి వివరించారు. ప్రతి ఏటా ఆగస్టు 1 నుంచి 7 వరకు తల్లి పాల వారోత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు. గర్భిణీ స్త్రీ ప్రసవం అయిన అనంతరం ముర్రుపాలు ఏ విధంగా, ఎప్పుడు ఇవ్వాలి, అలాగే తల్లి పాల వలన కలిగే లాభాల గురించి వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని, బిడ్డకు ఆరు నెలల వయసు వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని, తల్లి పాలలో మాత్రమే బిడ్డకు ఉన్నతమైన పోషకాలు లభిస్తాయని అన్నారు. బిడ్డకు రెండు సంవత్సరాల వయసు వరకు తల్లిపాలను కొనసాగించాలని చెప్పారు. బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా అనేక లాభాలు చేకూరుతాయని, గర్భ ధారణ అలస్యం చేయడంలో సహాయ పడుతుందని, అండాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా కాపాడుతుందని అన్నారు. గర్భిణీలు ప్రతి నెల కచ్చితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకుని, ఐరన్ మాత్రలు వేసుకోవాలని, సమయానికి పౌష్టిక ఆహారం తీసుకోవాలని సూచించారు. బిడ్డకు పాలిచ్చే విధానాన్ని తల్లులకు డెమో చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగభూషణం, ఏఎన్ఎం రేణుక, అంగన్వాడీ టీచర్లు బాలమణి, మహేశ్వరి, సౌమ్య, తల్లులు, కిషోరబాల బాలికలు పాల్గొన్నారు.

# రక్షాబంధన్ వనమహోత్స కార్యక్రమం



వెల్దుర్తి ఆగస్టు 7 (సిరిన్యూస్): తెలంగాణలో నిర్వహిస్తున్న వన మహోత్స వంలో భాగంగా వెల్దుర్తి మండల కేంద్రంలోని స్థానిక స్థానిక ఉన్నత పాఠశాలలో గురువారం వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ , మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని, వనాలు వర్షాలకు దోహదం చేస్తాయని తెలిపారు. అనంతరం పాఠశాలలో రక్షాబంధన్ కార్యక్రమం పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులు రాఖీలు కట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాసరావు, చార్లెస్,నవనీత, అమూల్య, సునీత, శైలజ, పద్మజ, వెంకట్ రెడ్డి,వాణిశ్రీ, విజయ్ మోహన్ రాజ్,రేణుకా దేవి తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు సంక్షేమ పథకాలు



వెల్దుర్తి ఆగస్టు 7 (సిరి న్యూస్) : బిజెపి మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఇంటింటికి బిజెపి...ప్రతి గడపకు బూత్ అధ్యక్షుడు" అనే కార్యక్రమాన్ని వెల్దుర్తి మండల కేంద్రంలో పలు బూత్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా అమలు కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గడపగడపకు వెళ్లి కుటుంబ సభ్యులకు వివరిస్తూ, అదేవిధంగా కేంద్ర భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ పిలుపుమేరకు "మహాజన్ సంపర్క్ అభియాన్" ఇంటింటికి బీజేపీ... గ్రామీణ వికాసం బీజేపీతోనే సాధ్యం, గ్రామ సౌభాగ్యం బీజేపీ తోనే సాధ్యం... కార్యక్రమంలో భాగంగా వెల్దుర్తి మండలంలో మండల ఇన్చార్జిలు బాదే బాలరాజ్, అశోక్ సాదుల,ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పడిగే దాసు అధ్యక్షతన స్థానిక బీజేపీ నాయకులతో కలిసి గ్రామంలో మన దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి 11 సంవత్సరాల సుపరిపాలన విజయాల గురించి కరపత్రాల రూపంలో గ్రామంలో ప్రతి ఇంటికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ , మాజీ మండల అధ్యక్షులు శేఖర్ గౌడ్ , కొండి రమేష్ ,ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షులు బాలకిషన్, ఉపాధ్యక్షులు నర్సింలు, సీనియర్ నాయకులు శివరాములు , కర్రె వెంకటేశం , హనుమాద్రి శ్రీధర్ గౌడ్ , బూత్ అధ్యక్షులు రమేష్, రంజిత్ రెడ్డి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతుధర్నాకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

- కౌడిపల్లిలో హరీష్ రావు ఘన స్వాగతం



కౌడిపల్లి ఆగస్టు 7( సిరి న్యూస్): రైతులకు సన్న వడ్లకు బోనస్ ఇవ్వాలని మెదక్ లో తలపెట్టిన రైతు ధర్నాకి గురువారం మండల కేంద్రమైన కౌడిపల్లి లో మండల పార్టీ అధ్యక్షుడు సార రామా గౌడ్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల నుండి భారీ ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు మెదక్ ధర్నాకి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మెదక్ రైతు ధర్నాకి వెళ్తున్న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ,ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి ,కొత్త ప్రభాకర్ రెడ్డి లకు స్థానిక బస్టాండ్ వద్ద నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. శాలువాలతో హరీష్ రావును సత్కరించి భారీగా నినాదాలు చేస్తూ మెదక్ ధర్నాకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుముల దుర్గారెడ్డి,రాజు నాయక్, బొడ్ల నవీన్ కుమార్, ఎల్లమయ్యా ,మైపాల్ రెడ్డి, కాంతారావు, మనోహర్ రెడ్డి, నాయికోటి రాజు,సారా కిషోర్ గౌడ్ ,నర్సింలు,పోల నవీన్ ,మంగలపర్తి సందీప్ కుమార్ ,కుత్బోద్దీన్ ,సంతోష్ గౌడ్ ,రాజు,శంకర్ గౌడ్, యాద గౌడ్, సుధాకర్, సత్తయ్య,మాధవ రెడ్డి,రవి యాదవ్ , దూద్యా నాయక్, సారా ప్రతాప్ గౌడ్ ,రవి సాగర్, రామాంజనేయులు, ఆంజనేయులు, యాదుల్ ,రవి, రమేష్ నాయక్ , ఆయా గ్రామాల నాయకులు భారీగా తరలివచ్చిన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చెరువులను తలపిస్తున్న రోడ్లు

- ఇబ్బంది పడుతున్న ప్రజలు



రామాయంపేట ఆగస్టు 7 (సిరి న్యూస్) : రామాయంపేట పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద రోడ్ల పరిస్థితి దయనీయంగా మారింది. వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి ఈ ప్రాంత రోడ్లు చెరువులను తలపించే స్థితిలో ఉన్నాయి. వర్షపు నీరు నిలిచిపోయి భారీగా గుంతలు ఏర్పడటంతో రాకపోకలు ప్రమాదకరంగా మారాయి. ముఖ్యంగా రిజిస్ట్రేషన్, వివాహ సంబంధిత పనుల కోసం వచ్చిన ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రజల అభిప్రాయాల ప్రకారం, సబ్ రిజిస్టర్ కార్యాలయం అనేది రోజూ వందలాది మంది ప్రజలు సందర్శించే ప్రధాన కార్యాలయం. అయితే అక్కడి రోడ్ల పరిస్థితి మూలంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు నడవడానికే ఇబ్బందిగా మారిందని వాపోతున్నారు. కొంతమంది ప్రజలు పొలిమేరల మధ్య నడిచేలా మారిందని చెబుతున్నారు. స్థానిక నివాసితుడు ఒద్ది స్వామి మాట్లాడుతూ, "ఇంతటి ప్రధాన కార్యాలయం వద్ద రోడ్ల పరిస్థితి ఇంత దయనీయంగా ఉండటం బాధాకరం. ప్రజల సమస్యను పరిగణనలోకి తీసుకొని అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి" అని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు రామాయంపేట మున్సిపాలిటీ మరియు రోడ్లు & భవనాల శాఖ (R&B) అధికారులను రంగంలోకి దిగి, అక్కడి రోడ్లను సీసీ రోడ్లుగా మార్చాలని, సమర్థవంతమైన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తాత్కాలికంగా అయినా గుంతలు పూడ్చి ప్రజలకు ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకోవాలంటున్నారు.

## రైతు ధర్నాకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



చేగుంట ఆగస్టు 7 (సిరిన్యూస్) : మెదక్ లో తలపెట్టిన జంగ్ సైరన్ రైతు ధర్నాకి గురువారం మండల కేంద్రమైన చేగుంట లో మండల పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు మెదక్ ధర్నాకి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల తాజా మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు మంచికట్ల, యూత్ అధ్యక్షులు అన్నం రవి, డిష్ రాజు, మాజీ ఎంపీటీసీ డాక్టర్ రమేష్, మాజీ సర్పంచ్ వడ్డెపల్లి నర్సిములు, శ్రీకాంత్, కుర్రలక్ష్మి నారాయణ,మురాడి రవి, పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి, మురారి సాయి, మొహ్మద్ అలీ, సోమా సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు

# పదేళ్లలో లేని అభివృద్ధి కాంగ్రెస్ హయాంలో

## లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు



- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

**రామాయంపేట ఆగస్టు 7 (సిరి న్యూస్)** : రామాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నూతనంగా రేషన్ కార్డు లబ్ధిరులకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు హాజర య్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గత పదేళ్లలో ప్రభుత్వం చేసిన పనులు ఎక్కడ కూడా కనిపించడం లేదని,ఇప్పటికీ కాంగ్రెస్ హయాంలో పల్లెల్లో గ్రామాల్లో చేసిన పాత పథకాలే పల్లెల్లో కనిపిస్తున్నాయన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసమే అనేక సంక్షేమ పథకాలను చేపట్టిందన్నారు. అందులోనే ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ చేసిన పథకాలే దర్శనమిస్తున్నాయన్నారు. ఇప్పటికీ అప్పటి నుండి కట్టిన ఇందిరమ్మ ఇండ్లు ప్రతి పల్లె గ్రామాల్లో ఉన్నాయన్నారు.డబుల్ బెడ్ రూమ్ వాళ్ళ లబ్ధిదారులకు లభించిన దాని కంటే ఇందిరమ్మ ఇండ్ల ద్వారా ఎంతో ప్రయో జనం ఉందన్నారు.రాష్ట్రం మొత్తంలో పేద ప్రజలకు సన్నబియ్యం ఎంతో ప్రతిష్టాత్మకం అయిందన్నారు.ఎంతో ప్రయాసంతో సన్న బియ్యం సరఫరా జరుగుతుందన్నారు.అలాగే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వల్ల ఎంతో లాభం ఉందన్నారు.రాష్ట్రంలో 10 సంవత్స రాల నుండి ఇవ్వని రేషన్ కార్డులను ప్రభు త్వం పంపించడం ద్వారా లక్షల కుటుంబా లకు ఆసరా ఇస్తుందన్నారు.పది సంవత్సరా ల్లో జరగని అభివృద్ధి 20 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా జరిగిందన్నారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లా డుతూ మెదక్ జిల్లా వ్యాప్తంగా 9665 రేషన్ కార్డులు మంజూరయ్యాయని అన్నారు.అదే విధంగా రామాయంపేట మండలంలో 1090 కొత్త రేషన్ కార్డులు మంజూరు కాగా అందులో 2123 పేర్ల నమోదు చేర్పులు మార్పులు చేసి వారికి అందజేస్తున్నామన్నా రు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నాగే ష్ ఆర్డిఓ రమాదేవి మండల తహసిల్దార్ రజ నీకుమారి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత్రావు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ఏసుగారి రమేష్ రెడ్డి రామాయంపేట ఆర్ఐ గౌస్ మొయినోద్దీన్ రూరల్ ఆర్ఐ గోపి వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఇంటింటి ప్రచారం



**మనోహరాబాద్, ఆగస్టు 7 (సిరి న్యూస్)** : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై బిజెపి పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బిజెపి మహా సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యా ప్తంగా జరిగిన ఇంటింటికి బిజెపి, ప్రతి గడపకు బూత్ అధ్యక్షుడు అనే కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని కాళ్ళకల్ గ్రామంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కరాటె మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, రైతుల అదిస్తున్న ఎరువులు, పంటల సాగు పెట్టుబడి సహాయం, అసంఘటిత కార్మికులకు అందిస్తున్న భీమా పథకం, నిరుపేద రోగులకు అందిస్తున్న వైద్య సదుపాయం తోపాటు గ్రామాలలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు అమలు కానీ హామీలను ఇచ్చి గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి మద్దతుదారులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని వారు సూచించారు. ఈ కార్యక్ర మంలో తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, నాయకులు కమ్మరి నరేందర్ చారి, ఉట్లనాగరాజు, గోపాల్, అనిల్, గణేష్, అశోక్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# చెట్టును ఢీకొట్టిన కారు



- ఇద్దరు మృతి

**శివంపేట్ ఆగస్టు 7 (సిరి న్యూస్)**: మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొని ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధి లోని చిన్న గొట్టిముక్కుల పంచాయతీ పరిధిలోని చాకరి మెట్ల సమీపంలో గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శివ్వంపేటకు చెందిన కొడకంచి బాలమణి, నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన డ్రైవర్ ఆంజ నేయులు కారులో నర్సాపూర్ నుండి శివ్వంపేట వైపు వెళుతు న్నారు. ఈ క్రమంలోనే చాకరి మెట్ల సమీపంలో మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొనడంతో కొడకంచి బాలమణి(70), డ్రైవర్ ఆంజనే యులు అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.

# పాఠశాలలో రక్షాబంధన్



**చిన్నశంకరంపేట ఆగస్టు 7 (సిరి న్యూస్)**: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నశంకరం పేట, ప్రాథమిక పాఠశాల చందాపూర్ లో గురువారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రాఖీ కట్టి సోదర భావాన్ని చాటారు. నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనందరం దేశానికి రక్ష అంటూ రక్షాలు కట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీప్లా రాథోడ్, చందాపూర్ పాఠశాల ప్రధానో పాధ్యాయుడు పరమేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు,కర్రెపోచయ్య, సునీత, మంజుల తోటమ్మ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కుల మిత్రులకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలి

- ఢిల్లీలో రేవంత్ రెడ్డిని కలిసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేశం గౌడ్




**కొల్చారం ఆగస్టు 7 (సిరి న్యూస్)**: కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలో చేపడుతున్న బీసీ కుల మిత్రులకు 42 శాతం రిజ ర్వేషన్ కచ్చితంగా కల్పించాలని కోరుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలవడం జరిగింది ఈ సందర్భంగా బీసీ కులాలు అందరూ మేమందరం మీకు అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లోకి మార్చండి

- జిల్లా బీజేపీ నాయకులు బ్రహ్మం



**అల్లాదుర్గం. ఆగస్టు 7 (సిరి న్యూస్)** : మెదక్ జిల్లా ను చార్మినార్ జోన్ లో మార్చాలని బిజెపి జిల్లా నాయకులు బ్రహ్మం ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మెదక్ జిల్లా ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జోన్ లో కొనసాగడం వల్ల నిరుద్యోగులకు తీవ్ర నష్టం జరుగు తుందని, ఉద్యోగ అవకాశాలలో, ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పలుమార్లు విషయమై జేపీసీ ఆధ్వర్యంలో ఎన్నిసార్లు ప్రభుత్వానికి విన్నవించిన పట్టించుకోవడంలేదని, గతంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తన ఎన్నికల హామీలు భాగంగా మెదక్ ప్రచార సభలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో విలీనం చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ప్రస్తుతం ఆయన వైఖరి ఓడ దాటే దాకా ఓడ మల్లన్న, ఓడ దాటినంక బోడ మల్లన్న అనే అనే విధంగా తయారైందని పేర్కొన్నారు.. ముఖ్యమంత్రి గారు జాప్యం చేయకుండా తన ఎన్నికల హామీలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జేపీసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో, జిల్లా వ్యాప్తంగా నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# అర్హులకు రేషన్ కార్డులు మంజూరు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**చిన్నశంకరంపేట ఆగష్టు 7 (సిరి న్యూస్) :** పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ప్రజా పాలన సాగుతుందని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. గురువారం చిన్న శంకరంపేట మండలంలో రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీసం ఒక్క రేషన్ కార్డు కూడా ఈయన చరిత్ర గత ప్రభుత్వానిది అని ఎద్దేవా చేశారు. ప్రతి పేద వారికి రేషన్ కార్డు ద్వారానే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తదనుగుణంగా ప్రభుత్వం గొప్ప ఆలోచనతో నూతన రేషన్ కార్డులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. గత పాలకులు అభివృద్ధిని విస్మరించారని 10 సంవత్సరాల కాలంలో చేయని అభివృద్ధి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ పథకాలు సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా నిరుపేదలకు కలగా మిగిలిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని శంకరంపేట మండలంలో 846 నూతన ఆరభద్రతా కార్డులు మంజూరు చేయడం జరిగిందని 1857 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేశామన్నారు. ఆహార భద్రతా కార్డుల జారి నిరంతర ప్రక్రియని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, మండలం తహసీల్దార్ మాలతి, ఆర్ ఐ రాజు, మండల పార్టీ అధ్యక్షుడు సాన సత్యనారాయణ, మాజీ ఎంపీపీ అన్న ప్రభాకర్, నాయకులు ఆవుల గోపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ రాజిరెడ్డి పుల్లా రావు తోపాటు నాయకులు కార్యకర్తలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

# ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంపై సమావేశం



**చేగుంట ఆగస్టు 7 (సిరి న్యూస్) :** కలెక్టర్ ఆదేశాల మేరకు, నాలుగు రోజులు నిర్వహించనున్న ప్రత్యేక పరిశుధ్య కార్యక్రమ నిర్వహణకు చేగుంట మండల్ చ ందాయిపెట్, గ్రామ స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో,గ్రామ పంచాయితీ సెక్రటరీ కృష్ణ సన్నాహక సమావేశం ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ మాట్లాడుతూ, ప్రత్యేక శ్రద్ధ తో,ప్రతి ఒక్కరు డ్రై డే నిర్వహించాలని . ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం లు, ఎస్.హెచ్.జీ సభ్యుల తో పాటు మల్టీపర్పస్ కార్మికులు, ఒక టీమ్ గా ఏర్పడి ప్రతి ఇంటిని సందర్శించాలని అన్నారు. ఇండ్ల పరిసరాలలో గల నీటి తొట్లు, పాత టైర్లు, కొబ్బరి బొండాలు, పూల కుండీలు, ప్లాస్టిక్ బకెట్లు తదితర వాటిని పరిశీలించాలని, అలా నిల్వ ఉన్న నీళ్లలో, దోమల లార్వా లేకుండా నిలువ ఉన్న నీటిని ఖాళీ చేయాలని అన్నారు. ప్రజలు, పాఠశాల విద్యార్థులకు వ్యక్తిగత, పరిసర ప్రాంత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.సురేందర్ , ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో సీసీ రోడ్ల పనులు ప్రారంభం



**రామాయ ంపేట , ఆగస్టు 7 (సిరి న్యూస్) :** రామాయంపేట మండల కేంద్రంలోని మూడవ మరియు నాలుగవ వార్డుల్లో రోడ్ల అభివృద్ధి పనులకు రూ. 1 కోటి వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల పనులను గురువారం నాడు ప్రారంభించారు.ఈ పనులు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.వార్డుల్లో రోడ్ల పరిస్థితి గత కొంతకాలంగా తీవ్రంగా దెబ్బతినిన నేపథ్యంలో ఈ అభివృద్ధి పనులు ప్రజల్లో హర్షాతిరేకాలు నింపాయి.ఈ సందర్భంగా చౌదరి సుప్రభాత రావు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడమే మా ప్రాధాన్యం.రోడ్డుపనుల ద్వారా ట్రాఫిక్ సౌకర్యం మెరుగవుతుంది.ఇది రామాయంపేట అభివృద్ధిలో మరో ముందడుగు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్లపైకి మురికినీరు

- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- రామాయంపేటలో వింత పరిస్థితి



**రామయంపేట ఆగస్టు 7 (సిరి న్యూస్) :** సాధారణంగా మురికినీరు రోడ్ల నుండి మోరుల (డ్రైనేజీ లైన్ల) వైపు పోవాలి. కానీ రామాయంపేట పట్టణంలో మాత్రం దీనికి విరుద్ధంగా, మోరుల నుంచే మురికినీరు రోడ్ల పైకి వస్తుండడం నిజంగా వింత మరియు ఆందోళన కలిగించే విషయం. నిన్నటి వర్షానికి మోరిలు నిండిపోయి మురికినీరు రోడ్ల మీదికి పొంగిపొర్లిన ఘటన ప్రజలను తీవ్ర అసౌకర్యానికి గురిచేసింది. ఈ మురికినీరు పొంగిపొర్లే ప్రాంతాల్లో ప్రజలు నిత్యవసరాలకు అవసరమైన కూరగాయల మార్కెట్లు ఉండటం గమనార్హం. ఫలితంగా మురికి నీటిలో నానిన పరిస్థితుల్లో ప్రజలు కొనుగోళ్లు చేయాల్సి రావడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం అధికంగా ఉంది. కాలరా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి జల వ్యాధుల ప్రమాదం రాకముందే అప్రమత్తమవాల్సిన అవసరం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక నివాసితుడు ఒడ్డి స్వామి మాట్లాడుతూ, “ఇది రామాయంపేటలో సాంప్రదాయ మార్గాలకు విరుద్ధమైన పరిస్థితి. మోరిల నుంచి రోడ్లపైకి నీరు రావడం అంటే డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా విఫలమైనట్టు స్పష్టం అవుతోంది. ప్రజలు ఆ మార్గంలో నడవలేక, సిగ్గుపడే స్థితికి వచ్చారు” అని అన్నారు. ఇకపోతే, డ్రైనేజీ సమస్యతో పాటు రోడ్ల వెడల్పు కూడా ఒక ప్రధాన సమస్యగా మారింది. మున్సిపల్ నిబంధనల ప్రకారం ప్రధాన రహదారుల వెడల్పును పెంచడం, డ్రైనేజీ లైన్లను పునఃసంఘటన చేయడం ద్వారా ఈ సమస్యకు స్థిర పరిష్కారం దొరుకుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు రామాయం పేట మున్సిపాలిటీ అధికారుల నుతక్షణమే స్పందించి, మోరిల పునరుద్ధరణ, రోడ్ల విస్తరణ పనులకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని వర్షాకాలం ముగించేలోగా శుభ్రమైన పరిసరాలను కల్పించాలన్నదే స్థానికుల ఆశ.

# జాతీయ చేనేత దినోత్సవం



**సదాశివపేట. ఆగస్టు 7 (సిరి న్యూస్) :** సదాశివపేటలోని చేనేత సహకార సంఘ భవనం నందు అధ్యక్షులు చింత ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి సదాశివపేట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి చేనేత కార్మికుల గురించి మాట్లాడుతూ చేనేత కార్మికులకు పింఛన్లు అర్హులైన వారికి మంజూరు చేయిస్తానని తెలిపారు. సంఘము ఉపాధ్యక్షులు గడీల గణేశం, మేనేజర్ చిలువరి వెంకటేశం, సభ్యులు గోనేశంకర్, చిలువరి రవి, మునిపల్లి రమేష్, పోల ప్రభు, అడ్డగట్ల మనోహర్, శ్రీ మార్కండేయ మందిరం చైర్మన్ చిలువరి రవికుమార్ జగదీష్, గుజ్జరీ ఆంజనేయులు, పద్మ మాణిక్యం, మధునాల నర్సింలు, భీమనపల్లి నర్సింలు, కొంగరి ప్రభు అమృతం స్వామి, గడీల ప్రభాకర్, రుమాల్ల కృష్ణ, ఏ శంకర్, గుజ్జారి నర్సింలు, గంజి అంబదాసు, చీకటి అంబయ్య, కర్ణాటక అమృతం, గంగారం, చంద్రమౌళి, రామచందర్, చేనేత కార్మికులు పాల్గొన్నారు. అనంతరం చేనేత కార్మికులకు సన్మానం చేయడం జరిగింది.

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**అల్లాదుర్గం.. ఆగస్టు 7 (సిరి న్యూస్) :** అల్లాదుర్గం మండల పరిధిలోని కాగితంపల్లి గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి లు మాట్లాడుతూ పుట్టిన శిశువు కు గంటలోపు తల్లి ముర్రుపాలు తాగించడం వల్ల బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ పాలలో అనేక పోషకాలు ఉంటాయని తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివని పేర్కొన్నారు. సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు ప్రభుత్వం అన్ని రకాల తోడ్పాటు అందిస్తుంది




- జాతీయ చేనేత దినోత్సవం ర్యాలీని ప్రారంభించిన అదనపు కలెక్టర్
- చేనేత కార్మికులు తమ వృత్తిలో అధునాతన పద్ధతులు అవలంబించాలి
- ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేనేత వృత్తి మరింత అభివృద్ధి
- అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 7 (సిరి న్యూస్):** చేనేత మహిళలు సంఘాలుగా ఏర్పడి ప్రభుత్వ పథకాలలో లబ్ధి పొందాలి. చేనేత కళాకారుల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేత జౌళీ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి ఐటిఐ కళాశాల నుండి కలెక్టరేట్ వరకు చేనేత కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన చేనేత కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చేనేత కార్మికులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమ వృత్తిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవడం ద్వారా చేనేత కల అంతరించిపోకుండా ఉంటుందన్నారు. చదువుకున్న యువకులు చేనేత వృత్తిలోకి వస్తే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పని సులువు అవడంతోపాటు అనేక నూతన రకాల ఉత్పత్తులు తీసుకువచ్చే అవకాశం ఉంటుందన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక రకాల పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 4 చేనేత సహకార సంఘాలలో 74 చేనేత మగ్గాలు జియో ట్యాగింగ్ చేసినట్లు తెలిపారు. జిల్లాలోని నాణ్యమైన లుంగీలు, తువ్వాలలు, చేతి రుమాలు , మెరినో ఉన్ని బ్లాంకెట్ లు, మగ్గాలపై ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నేతన్న అభయహస్తం కార్యక్రమంలో భాగంగా రూ.168 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో చేనేత సహకార సంఘాలకు పావుల వడ్డీ రుణాలు కామన్ వర్క్ షెడ్ ఏర్పాటు, 40శాతం రాయితీపై నూలు, క్యాష్ క్రెడిట్, లాంటి పథకాల ద్వారా చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం నేతన్న పొదుపు పథకం లో చేనేత కార్మికులు ఎనిమిది శాతం డబ్బులు చెల్లిస్తే ప్రభుత్వం ఎనిమిది శాతం డబ్బులు జమ చేస్తుందన్నారు జిల్లాలో అర్హత కలిగిన 31 మంది చేనేత కార్మికులు ఈ పథకానికి అర్హత పొందినట్లు తెలిపారు.

# మెనూప్రాకారం భోజనం అందించాలి

- జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీష్
- బీసీ బాలుర వసతి గృహం తనిఖీ




**ఝరాసంగం ఆగస్టు 7 (సిరి న్యూస్) :** మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని గురువారం బీసీ సంక్షేమ జిల్లా అధికారి జగదీష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో ఉన్న విద్యార్థులతో మాట్లాడి వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి బీసీ బాలుర సంక్షేమ అధికారి శారద మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని అన్నారు. వసతి గృహంలో శానిటేషన్ మెరుగ ఉండేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత వసతి గృహ సంక్షేమ అధికారులకు ఆదేశించారు.

# ప్రతివిద్యార్థి విధిగా మొక్కనాటాలి

- మొక్కలు నాటిన లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాయి సంగమేశ్



**నారాయణఖేడ్ ఆగస్టు 7 (సిరి న్యూస్) :** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ లోని ఇందిరా నగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాయి సంగమేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి తన వంతుగా ఒక మొక్కను నాటి సౌరక్షించాలని ఆయన అన్నారు. పర్యావరణాన్ని కాపాడినప్పుడే మానవ మనుగడ సాఫీగా కొనసాగుతోందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎనర్జీ డ్రింక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ చైర్మన్ రాజ్ కుమార్, ట్రెజరర్ హైమత్, లయన్స్ క్లబ్ సభ్యులు పరమేశ్వర్ పాఠశాల హెచ్ఎం , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఎన్ని కష్టాలో

## ఇసుకకు కటకట

- కొత్త ఇంటి నిర్మాణ వస్తువుల ధరలతో తప్పని ఇబ్బందులు
- పునాధులకు ఇసుక దొరక్క దస్టుతో నిర్మాణం
- తూప్రాన్ మెదక్ ప్రాంతాల్లో ఇసుకడంపులు ఏర్పాటు చేయాలి
- లబ్ధిదారుల వేడుకోలు



**రామాయంపేట ఆగస్టు 7 (సిరి న్యూస్) :** ఎంతో ప్రతిష్టంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రమంతటా ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు సొంత స్థలాలలో కట్టుకునే వారికి 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతున్నది గతంలో కూడా కాంగ్రెస్ సాయం లో 5 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగింది అప్పటికి ఇప్పటికీ ఇంటి నిర్మాణ సామాగ్రి విపరీతంగా పెరిగిపోవడం కనీసం ఒక రూము నిర్మాణానికి పది లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందని లబ్ధిదారులు అంటున్నారు అటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వపరంగా ఇళ్ల నిర్మాణానికి కనీసంగా పకృతి పరంగా లభించే ఇసుకతో పాటు కంకర మొదలైన వాటిపై సబ్సిడీ వస్తే ఏదో విధంగా ఇల్ల నిర్మాణం చేసుకుంటామని అంటున్నారు రామాయంపేట మండల పరిధిలో మున్సిపాలిటీ ఏరియాలో లబ్ధిదారులకు చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి అంటున్నారు పట్టణ పరిధి అనేక అభివృద్ధి నిర్మాణాలు సొంతంగా పెద్ద ఎత్తున నిర్మాణాలు జరుగుతున్న తరుణంలో ఇంటి సామాగ్రి కి పోటీ తత్వం ఏర్పడడం అందువల్ల లబ్ధిదారులకు అనుకున్నంత నిధులు లేకపోవడం ఇబ్బందికరంగా ఏర్పడింది అంటున్నారు కొందరు పునాదులను డస్టుతో నిర్మించు కొంటున్నారని అంటున్నారు ఇలాంటి పరిస్థితుల్లో మండల పరిధిలో లబ్ధిదారులకు కొద్దిగా గొప్ప సౌకర్యం కలగడానికి ఇసుక డంపులను తూప్రాన్ మెదక్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తామని అధికారులు తెలపడం దానిపై రవాణాచార్జీలు తో ఇసుక తెచ్చుకుంటామని తమ ఇళ్లకు సౌకర్యంగా ఉంటుందని వాళ్ళు అంటున్నారు వెంటనే ఈ కార్యక్రమం లో తహసీల్దార్‌పై అధికారులతో మాట్లాడి లబ్ధిదారులకు ఇసుక పంపిన పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు..

# ఇందిరమ్మ ఇంటికి పూజ

**కొహీర్ మండల్, ఆగస్టు 7 (సిరి న్యూస్):** కొహీర్ మండల్ దిగ్వాల్ గ్రామంలో ప్రజ పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున దిగ్వాల్ గ్రామంలో ఆత్మ కమిటీ చైర్మన్ పట్లోళ్ల రామలింగా రెడ్డి బోయిని నారాయణ (లబ్ధిదారులు)ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రవికుమార్ మాజీ వార్డు సభ్యులు ,యాదగిరి, సంజీవ్, దాస్తాన్న , తైసీమ్, జాహీర్ రాములు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...



# కేతకిలో బీసీ సంక్షేమ శాఖ అధికారి పూజలు



**ఝరాసంగం ఆగస్టు 7 (సిరి న్యూస్) :** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయానికి గురువారం శ్రావణమాసం పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎ.జగదీష్ దర్శించుకున్నారు. ముందుగా ఆలయ ఆవరణలోని అమృత గుండంలో పాదాచారణ చేసి గర్భగుడిలోని పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేసి పూలమాల శాలువతో సన్మానించారు.సంక్షేమ శాఖ అధికారి వెంట రజక సంఘం సీనియర్ నాయకులు దత్తు, రజక విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి శివకుమార్ పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలి

- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- 9 అంతస్తుల రాజగోపురానికి శంకుస్థాపన



**గుమ్మడిదల ఆగస్టు 7 (సిరి న్యూస్) :** భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచే విధంగా 9 అంతస్తుల రాజగోపుర నిర్మాణం చేపట్టడం జరుగుతుందని పటాన్ చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని బొంతపల్లి శ్రీ భద్రకాళీ సహిత వీరభద్ర స్వామి ఆలయ పరిసరాలలో 142 అడుగుల రాజగోపాల నిర్మాణంకు ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి, కార్యనిర్వాహన అధికారి శశిధర్ గుప్తా తో కలిసి శంకుస్థాపన చేశారు. ఆలయ మర్యాదలతో అర్చకులు మంత్రోచ్చరణముల మధ్య 9 అంతస్తుల రాజ గోపుర నిర్మాణంకు పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండే విధంగా రాజగోపుర నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్ దశరథ, ధర్మకర్తలు అశోక్ గౌడ్, యాదగిరి గౌడ్, భాస్కర్ గౌడ్, మద్దెటి వీరస్వామి యాదవ్, శ్రీనివాస్ గౌడ్, ఠాకూర్ బజరంగ్ సింగ్, పూజారి కృష్ణ, పొన్నబోయిన రాజు, పోతరాజు ఆశ, మాజీ చైర్మన్ లు సురభి నాగేందర్ గౌడ్ , గటాటి భద్రప్ప, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి , నియోజకవర్గం ఆత్మకమిటి చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండలం కాంగ్రెస్ అధ్యక్షులు పుట్ట నర్సింగ్ రావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు కుమార్ గౌడ్, గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.

# గుంతల రోడ్లకు మోక్షం కల్పించండి

- సమస్య లపై సబ్ కలెక్టర్ కు వినతి



**నారాయణఖేడ్ ఆగస్టు 7 (సిరి న్యూస్) :** నియోజకవర్గ కేంద్రంలో పలు సమస్యలపై ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి ని కలిసిన న్యాయవాది, ఎమ్మార్పిఎస్ కన్వీనర్ అలిగే జీవన్. ఈ సందర్భంగా అలిగే జీవన్ మాట్లాడుతూ నారాయణఖేడ్ పట్టణం రాజీవ్ చౌక్, అంబేద్కర్ చౌక్ వద్ద రోడ్డు మోకాలు వంటి గుంతలతో వాహనదారులు పాదాచార్యులు నానా ఇబ్బందులకు గురవుతున్నారని అధికారులు నాయకులు రోజూ ఈ గుంతలలో నుండే తిరుగుతున్నారు కానీ ఇది మాత్రం వారికి కనబడటం లేదా అని అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోనే రోడ్లు ఇలా ఉంటే నియోజకవర్గంలోని గ్రామాల పరిస్థితి ఏమిటని అలిగే జీవన్ మండి పడ్డారు. రాజ్యాంగ కర్త అంబేద్కర్ విగ్రహం ముందే పూర్తిగా చెడిపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని సబ్ కలెక్టర్ ఉమహారతి కి వినతి పత్రం సమర్పించారు. వెంటనే మారమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలని, లేని పక్షంలో ఉద్యమం ఉదృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం తడ్కల్ మండల అధ్యక్షులు లాల్ కుమార్, ఉపధ్యక్షులు అంజి, గంగారాం, రాజు, సాయిలు, డేవిడ్, యాదయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# జగద్గురువుల అనుష్టానంలో గరికపాటి ప్రవచనం




**సదాశివపేట. ఆగస్టు 7 (సిరి న్యూస్) :** సదాశివపేట పట్టణంలోని వీరశైవ సమాజం చౌకీమఠం, జగదురు పంచాయతీ ఆగస్టు 4 నుండి 8వ తేదీ వరకు నిర్వహించబడుతున్న కాశీ జగద్గురువుల శ్రావణమాస ధర్మ ప్రచార, అనుష్టాన, ప్రవచన కార్యక్రమంలో భాగంగా మూడవరోజు డాక్టర్. గరికపాటి బసవ నరసింహారావు ప్రవచనం గావించారు. గరికపాటి నరసింహారావు శ్రావణమాసంలో జగద్గురువుల సామూహిక ఇష్టలింగార్చన ప్రవచన కార్యక్రమంలో శివనామ మహత్యము గురించి ధార్మిక ప్రవచనాన్ని అందజేశారు. ప్రవచన అనంతరము జగద్గురువులు గరికపాటి నరసింహారావు దంపతులకు మంగళ ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చీల మల్లన్న మాట్లాడుతూ సమాజంలోని భక్తుల్లో భక్తి భావనను పెంపొందింప చేసేందుకు సంవత్సరంలో ఒకసారైనా ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ ధార్మిక ప్రవచన ఖాతాలచే ప్రవచనాలు ఇప్పించడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. జగద్గురువుల మంగళ ఆశీస్సులు అనంతరం సమాజ సభ్యులు గరికపాటి నరసింహారావు దంపతులకు పూలమాల శాలువా వస్త్రాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివాచార్యులు గురు సిద్ధ మణికంఠ శివాచార్య, జ్ఞాన సిద్ధ ఓంకార్ శివాచార్య , అర్చకులు, సమాజం ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం, గౌరవ అధ్యక్షులు బోడగామ శ్రీశైలం, ఉపాధ్యక్షులు కోవిరి విజయకుమార్ ,గంతల బసవరాజ్, సి.హెచ్ రాములు మరియు రేణుక ఆచార్య మహిళా మండలి సభ్యులు సమస్త భక్తజనులు పాల్గొన్నారు.

# భరత్ నగర్, అల్గోల్ వెళ్లే రోడ్డుపై

# ప్రమాదాలు

- పట్టించుకోని ప్రజాప్రతినిధులు
- తక్షణమే కొత్త రోడ్డు నిర్మించాలి
- సీపీఎం బస్తీబాటలో సీపీఎం ఏరియా కమిటీ సభ్యులు ఎస్. మహిపాల్



**జహీరాబాద్ టౌన్, ఆగస్టు 7 (సిరి న్యూస్) :** జహీరాబాద్ పట్టణంలోని బైపాస్ రోడ్డు నుండి భరత్ నగర్, అల్గోల్ వెళ్లే రోడ్డుపై గుంతలు పడి ప్రజలు, వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, తక్షణమే కొత్త రోడ్డు వేయాలని సిపిఎం ఏరియా కమిటీ సభ్యులు మహిపాల్ ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు. సిపిఎం బస్తీ బాటలో భాగంగా ఈరోజు రోడ్డుపై పర్యటించి ప్రజలతో, వాహన దారులతో మాట్లాడి, పూర్తిగా మురికి నీళ్లతో నిండిన గుంతల మయంగా మారిన రోడ్డుపై నాట్లు వేస్తూ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్ మహిపాల్ మాట్లాడుతూ గతంలో అనేక సందర్భాలలో అనేకమంది ప్రజలు అధికారులకు ప్రభుత్వానికి విన్నవించిన పట్టించుకోకుండా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని ప్రజలు గుంతలలో పడి ప్రమాదాలకు గురవుతున్నా అధికారులు ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. ఈ సమస్యపై అధికారులు తక్షణమే స్పందించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తిరుపతి ముతాబీర్, ఫహీం, ప్రజా సంఘాల నాయకులు కిరణ్, శ్రీకాంత్, మోహన్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# జీఎంఆర్ ఫౌండేషన్ దాతృత్వం

- పేద కుటుంబానికి నిత్యావసరాలు పంపిణీ జీఎంఆర్ ఫౌండేషన్



**నారాయణఖేడ్ ఆగస్టు 07 సిరి న్యూస్):** కంగ్టి మండలం తుర్క వడగం, గ్రామానికి చెందిన దొడ్డి సోపన్ కుటుంబం, దురదృష్టవశాత్తు పదిరోజుల క్రితం కుటుంబ యజమాని గృహపతి, మృతి చెందడంతో హార్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా విషయం తెలుసుకొని పరిస్థితిని గమనించినా జిఎంఆర్ ఫౌండేషన్, మానవతా దృక్పథంతో స్పందించింది. ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్ సహాయ సహకారాలతో జిఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, ఆ కుటుంబానిక నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో అనుముల తుకారాం, ఉమాసింగ్, రవి సింగ్, నరేష్ గౌతమ్ శోభన్ సభ్యులు సాగర్, సూర్యకాంత్ గ్రామ యువకులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# నానో యూరియాతో కొరతకు చెక్



- అర లీటరు నానో యూరియా బస్తా యూరియాతో సమానం
- పంటల దిగుబడిలో 8శాతం అధికంగా వచ్చే చాన్స్
- గతనెల వరకే 2.24 లక్షల టన్నుల యూరియా లోటు
- నానోయూరియా వాడకంపై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన
- అన్ని పంటలకు వాడొచ్చు
- వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఆఫీసర్లు

**హత్నూర, ఆగస్టు 7 (సిరి న్యూస్) :** రాష్ట్రంలో సాధారణ యూరియా కొరతను అధిగమించేందుకు ప్రత్యామ్నాయంగా నానో యూరియాను వినియోగించేందుకు దౌల్తాబాద్ లో రైతులకు గురువారం అగ్రికల్చర్సైంటిస్టులు, ఆఫీసర్లు అవగాహన కల్పిస్తున్నారు. లిక్విడ్ రూపంలో ఉండే నానో యూరియాలోనూ యూరియాతో సమానమైన నత్రజని ఉంటుంది. పైగా దీని రవాణా, నిల్వ, వినియోగం కూడా సులభంగా ఉండడమే కాకుండా రైతులకు ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుంది. డిమాండ్ మేరకు యూరియా అందుబాటులో లేని పరిస్థితుల్లో నానో యూరియా వినియోగమే కొరతకు పరిష్కారంగా కనిపిస్తుంది. లీటరు నీటిలో 4 ఎంఎల్ నానో యూరియాను కలిపి స్ప్రే చేయాలి. డ్రోన్ ద్వారా వినియోగిస్తే 10 లీటర్ల సామర్థ్యం ఉంటే 250 ఎంఎల్, 20 లీటర్ల సామర్థ్యం ఉంటే 500 ఎంఎల్ సరిపోతుంది. పంట వేసిన తర్వాత మొదట సాధారణ యూరియా, డీఏపీ గానీ వాడాలని, పిలకలు వచ్చే దశ నుంచి నానో యూరియా స్ప్రే చేయాలని , పత్తి, కంది వంటి పంటలకు దుక్కుల సమయంలోనే సాధారణ యూరియా వాడి, తర్వాత నానో యూరియా స్ప్రే చేయాలని ఇఫ్కో కంపెనీ పేర్కొంటుంది. ఇఫ్కో కంపెనీకి చెందిన నానో యూరియా మార్కెట్‌లో, ఆన్లైన్లోనూ అందుబాటులో ఉంది. యూరియా బస్తా రేటు రూ.270 కాగా, అర లీటర్ నానో యూరియా రూ.225 కు లభిస్తుంది, ఎకరం పంటకు సరిపోతుంది. సాధారణ యూరియాతో పోలిస్తే 8 శాతం ఎక్కువ దిగుబడి వచ్చినట్టు తేలింది. తెలంగాణ జయశంకర్ అగ్రికల్చర్వర్సిటీ, ఐకార్ రీసెర్చ్ చేశారు . దీంతో కేంద్ర ప్రభుత్వం కూడా నానో యూరియాను 1985లో ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్‌లో చేర్చింది. కేంద్రం 9.80 లక్షల టన్నులు మాత్రమే కేటాయించింది. గత నెల వరకే 2.24లక్షల టన్నులు కోత పెట్టింది. ఈనెల సరఫరా చేయాల్సిన 1.70లక్షల టన్నులు ఇంకా ఇవ్వలేదు. దీంతో యూరియా కొరత ఏర్పడింది. ఇక నానో యూరియా వాడడం ద్వారా యూరియా వినియోగాన్ని 25- నుంచి 40 శాతం తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. అయితే నానో యూరియాపై రైతుల్లో అవగాహన లేకపోవడంతో యూరియా బస్తాల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖ, ఇఫ్కో కంపెనీ సంయుక్తంగా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామస్థాయిలో సదస్సులు నిర్వహించి డ్రోన్ల ద్వారా ఎలా స్ప్రే చేయాలో ప్రాక్టికల్‌గా చూపిస్తున్నారు. ఆయా కార్యక్రమాల ఫలితంగా రైతులు క్రమంగా నానో యూరియా వైపు మొగ్గు చూపుతున్నారు. కాలుష్యాన్ని తగ్గించి దిగుబడిని పెంచుతుంది. 45 కిలోల యూరియా బస్తాకు 500 ఎంఎల్ నానో యూరియా సమానం. రేటు కూడా దాదాపు సమానమే. పంటల మీద యూరియా చల్లితే సగం నత్రజని మాత్రమే మొక్కలకు చేరుతుంది. మిగిలిన యూరియా నేల, నీటిలో కలిసి కాలుష్యాన్ని పెంచుతుంది. అదే నానో యూరియాను స్ప్రే చేయడం ద్వారా నత్రజని నేరుగా మొక్కలకు చేరుతుంది. ఇది కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా 8 శాతం వరకు దిగుబడి పెంచుతుందని అధ్యయనాలు చెప్తున్నాయి. అన్ని రకాల పంటలకు నానో యూరియా వాడుకోవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు పేర్కొంటున్నారు. వరి, మొక్కజొన్న, కూరగాయల పంటల్లో మంచి దిగుబడి వస్తుంది. ఏ డి ఎ రమాదేవి, ఎం ఎ ఓ శ్రీనివాసరావు, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.



## ప్రభుత్వాలు మారిన కానుకుంట రోడ్డుకు మోక్షం లేదు

- బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి

**గుమ్మడిదల, ఆగస్టు 7 (సిరి న్యూస్ )** ప్రభుత్వాలు మారిన కానుకుంట రోడ్డు పరిస్థితి మాత్రం మార్పు రావడంలేదని బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు.పార్టీ పిలుపు మేరకు మహా సంపర్క్ అభియాన్ ర్యాలీ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని కానుకుంట గ్రామం నుండి గుమ్మడిదల వరకు రోడ్డు పరిస్థితిపై పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగాజిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న కానుకుంట రోడ్డు పరిస్థితి మాత్రం మార్పు రావడంలేదని అన్నారు. గ్రామ ప్రజలు నిత్యం రోడ్డు పైన ప్రయాణం చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం హయాంలో సైతం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి కానుకుంట రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా మార్చాలని డిమాండ్ చేశారు. మార్పు రాకపోతే ఉద్యమాన్ని తీవ్రం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఐలేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పలుగు గోవర్ధన్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సామల అంజిరెడ్డి, గుమ్మడిదల మండలం మహిళా మోర్చా అధ్యక్షురాలు సృజనలక్ష్మి, అనిత, మండల ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు, రాజిరెడ్డి, యాదగిరి, సత్యనారాయణ, రాంరెడ్డి, సాయి కుమార్, భాస్కర్ గౌడ్, రాజశేఖర్, సరి గారి వీరారెడ్డి, భూత అధ్యక్షులు మధు, యాదగిరి, నాగరాజు, జనార్ధన్ రెడ్డి, సాయి కుమార్ రెడ్డి, బాల్రెడ్డి, నల్లవల్లి మనోజ్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుందా

- తరగతి గదులు, వంటశాల రికార్డులను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్
- మైనార్టీ బాలికల వసతి గృహం ఆకస్మిక తనిఖీ



**నారాయణఖేడ్ ఆగస్టు 7 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ పట్టణంలోని తెలంగాణ మైనార్టీ బాలికల పాఠశాల,కళాశాల వసతి గృహాన్ని గురువారం నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఎన్, ఉమా హారతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె తరగతి గదులను వంటశాల రికార్డులను శూన్యంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్య వసతులు సక్రమంగా అందిస్తున్నారా లేదా అని ఆమె ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలకు మంచి ఆహారాన్ని స్వచ్ఛమైన నీటిని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సబ్ కలెక్టర్ ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.

## వేతనాల కొరత తీర్చండి

- భగీరథ కార్మికులకు నాలుగు నెలలుగా అందని ద్రాక్షేణా
- మండల ప్రత్యేక అధికారికి వినతి పత్రం అందజేత



**రాయికోడ్, ఆగష్టు 7 (సిరి న్యూస్) :** నాలుగు నెలలుగా జీతాలు అందక అవస్థలు పడుతున్న మిషన్ భగీరథ కార్మికులు, మండల కేంద్రంలోని పాంపాడ్ మిషన్ భగీరథ ప్రాజెక్టులో పని చేస్తున్న కార్మికులకు గత 4 నెలలుగా జీతాలు చెల్లించడంలో కాంట్రాక్టు నిర్లక్ష్యం చేస్తున్నారని గురువారం మండల ప్రత్యేక అధికారి జగదీష్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం భగీరథ కార్మికులు మాట్లాడుతూ నాలుగు నెలలు గడిచిపోతున్నా సకాలంలో వేతనాలు చెల్లించడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.దీం తో కుటుంబ పోషణ భారంగా అవుతుందని తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. పలు మార్లు కాంట్రాక్టును అడిగిన పట్టించుకోవడం లేదని కాంట్రాక్టు పై మండిపడ్డారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రత్యేక అధికారి జగదీష్ మాట్లాడుతూ మీ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సకాలంలో జీతాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మికులు, ఎంపీడీఓ తదితరులు ఉన్నారు.